మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 202
పేజీలు : 3

శుక్రవారం 20.02.2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## ఎన్నికల ఫలితాలపై రాహుల్ అభినందించారు

**-పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్**



**టీ మీడియా, ఫిబ్రవరి 19 ,ఢిల్లీ** :ఎన్నికల ఫలితాల పై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తమను అభినందించారని పీసీసీచీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారం లో హైకమాండ్ ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. మంత్రులందరితో తమ పార్టీ అగ్రనాయకులు సమావేశమయ్యారని తెలిపారు.మార్చి 15 లోపు నామినేటెడ్ పోస్టుల భర్తీ పూర్తవుతుందని ఈ సందర్భంగా మహేష్ గౌడ్ చెప్పారు. రాజ్యసభ అభ్యర్థులపై రెండు రోజుల్లో ఢిల్లీకి వెళ్లనున్నట్లు తెలిపారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అంశం హైకమాండ్ దగ్గర చర్చకు వచ్చినట్లు చెప్పారు. రాజగోపాల్ రెడ్డితో త్వరలోనే పార్టీ మాట్లాడుతుందని అన్నారు. ప్రజలు సంక్షేమాన్ని ఆస్వాదిస్తున్నారు కాబట్టే.. పార్టీని ఆశీర్వదించారని పేర్కొన్నారు.

# ఎస్ఐఆర్ కు సన్నాహకాలు




## త్వరగా పూర్తి చేయాలి : ఈసీ సూచన

### ● బిహార్‌లో పూర్తైన ప్రక్రియ

**టీ మీడియా, ఫిబ్రవరి 19, ఢిల్లీ బ్యూరో** : ఓటరు జాబితాకు సంబంధించి దేశవ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్?(ఎస్?ఐఆర్?) నిర్వహించనున్నట్లు ప్రకటించిన ఎన్నికల కమిషన్? ఆ దిశగా చర్యలను ముమ్మరం చేసింది. ఎస్?ఐఆర్?కు సంబంధించి సన్నాహక పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని 22 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈసీ సూచించింది. ఏప్రిల్ నుంచి ఎస్?ఐఆర్? మొదలయ్యే అవకాశం ఉంది. 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్?ఐఆర్ పూర్తయితే దేశమంతా ఆ ప్రక్రియ సంపూర్ణమవుతుంది. ఎస్?ఐఆర్ ప్రక్రియ బిహార్‌లో పూర్తి కాగా మరో 9 రాష్ట్రాల్లో కొనసాగుతోంది. అసోంలో ఎస్?ఐఆర్ స్థానంలో నిర్వహించిన ఎస్?ఆర్? ఈనెల 10న పూర్తయినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది.మూడోదశలో ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, చండీగఢ్, దాద్రా నాగర్ హవేలీ, డామన్ దయ్యూ, హరియాణా, హిమాచల్ ప్రదేశ్, జమ్ము కశ్మీర్, ఝార్ఖండ్, కర్ణాటక, లద్దాఖ్?, మహారాష్ట్ర, మణిపుర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, దిల్లీ, ఒడిశా, పంజాబ్, సిక్కిం, త్రిపుర, తెలంగాణ, ఉత్తరాఖండ్?లో ఎస్?ఐఆర్?ను నిర్వహించనున్నారు. ఈ విషయంపై ప్రధాన ఎన్నికల అధికారులకు రాసిన లేఖలో, పాన్-ఇండియా ఓటర్ల జాబితా ా×=ని గత సంవత్సరం జూన్‌లో ఆదేశించినట్లు పోల్ అథారిటీ ఓ ప్రకటనలో తెలిపింది. ఇదిలా ఉండగా, బిహార్‌లో ఎస్?ఐఆర్? ప్రక్రియ పూర్తికాగా, తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రక్రియ కొనసాగుతోంది.





### బంగాల్ ప్రభుత్వానికి సుప్రీం హెచ్చరిక

ఇదిలా ఉండగా, కొద్దిరోజుల క్రితం, బంగాల్‌లో నిర్వహిస్తోన్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు విచారణ జరిపింది. ఈ నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సర్ ప్రక్రియలో ఏవైనా ఆదేశాలు, స్పష్టత అవసరమైతే తాము జోక్యం చేసుకుంటామని తెలిపింది. అంతేకానీ ఎస్ఐఆర్ కసరత్తులో అడ్డంకులు కల్పించే ప్రయత్నాలు చేయవద్దని బంగాల్ ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఈ విషయాన్ని అన్ని రాష్ట్రాలు అర్థం చేసుకోవాలని పేర్కొంది. ఈ మేరకు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ ఎన్‌వీ అంజారియా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. మరోవైపు, ఎస్?ఐఆర్? ప్రక్రియ కోసం దాదాపు 300మంది అధికారులను కేటాయించాలని బంగాల్ ప్రభుత్వాన్ని కోరితే, కేవలం 80 మంది గ్రేడ్-2 స్థాయి అధికారులనే కేటాయించిందని న్యాయస్థానానికి ఎన్నికల కమిషన్? తెలిపింది.మరోవైపు ఈసీ అధికారులు రాష్ట్రాన్ని లక్ష్యంగా చేసుకున్నారని బంగాల్ ప్రభుత్వం పేర్కొంది. అర్హులైన ప్రజలను ఓటర్ల జాబితాల్లో చేర్చడం లేదని తెలిపింది. ఇంటి పేర్లలో అక్షరదోషాలు, వివాహం తర్వాత మహిళల చిరునామాల్లో మార్పు వంటి చిన్న లోపాలను సాకుగా చూపి ఓట్లు తొలగిస్తున్నారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లింది. దీనివల్ల 1.36 కోట్ల మంది ఓటర్లు ప్రభావితమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. తమ స్థానికతను నిరూపించుకోవడానికి ఓటర్లకు ఎన్నికల కమిషన్? ఒక్క అవకాశము కూడా ఇవ్వలేదని బంగాల్ సర్కార్ న్యాయస్థానానికి తెలియజేసింది. దీనిపై సుప్రీం కోర్టు స్పందిస్తూ రాష్ట్రంలో ఓటర్ల దరఖాస్తులు పూర్తి చేయడానికి, డేటాను ఖరారు చేయడానికి గడువును ఒక వారం పొడిగిస్తున్నట్లు పేర్కొంది.

### 'ఈసీ' పై మమతా కీలక వ్యాఖ్యలు!

ఇదిలా ఉండగా, ఎన్నికల కమిషన్?పై బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మంగళవారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల కమిషన్ "తుగ్లకీ? కమిషన్" లాగా వ్యవహరిస్తోందని విమర్శించారు. బీజేపీ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ఓటర్ల జాబితాలను ప్రభావితం చేస్తోందని ఆరోపించారు. విలేకరులతో మాట్లాడిన మమతా ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఈసీ నిబంధనలను ఉల్లంఘిస్తోందని, సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరిస్తుందని, గందరగోళ వాతావరణాన్ని సృష్టిస్తోందని ఆరోపించారు.

చేశారు.



## మే నెలలో...
## కవిత కొత్త పార్టీ

- వచ్చే ఎన్నికల్లో సిద్దిపేట, బోధన్ నుంచీ పోటీ
- హైదరాబాద్‌లో మీడియా చిట్ చాట్

**టీ మీడియా ఫిబ్రవరి 19, హైదరాబాద్ బ్యూరో:**తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కల్వకుంట్ల కవిత పొలిటికల్ ఇంపాక్ట్ పరిమితంగానే ఉన్నా, భవిష్యత్‌లో మాత్రం పోటీఇవ్వగల సత్తా ఉందని నిరూపించుకున్నారు. దీంతో భవిష్యత్ రాజకీయ ఎత్తుగడలకు కవిత ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. కొత్త పార్టీపై క్లారిటీ లేకుండానే మున్సిపల్ బరిలోకి దిగి బోణి కొట్టారు. తాజాగా కొత్త పార్టీ ఏర్పాటుపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక ప్రకటన చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా చిట్ చాట్‌లో ఆమె మాట్లాడారు.ఈ ఏడాది మే నెలలో కొత్త పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు కవిత ప్రకటించారు. మే మొదటి

మిగతా 3లో..

# తెలంగాణలో మరో ఎయిర్‌పోర్ట్..

### త్వరలోనే పనులు స్టార్ట్..

**టీ మీడియా ఫిబ్రవరి 19, హైదరాబాద్ బ్యూరో:**తెలంగాణలో ప్రస్తుతం ప్రయాణికుల కోసం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ ఒక్కటే అందుబాటులో ఉంది. ఇక వరంగల్‌లో మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి



అనుమతులు రాగా.. భూసేకరణ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. ఇక కొత్తగూడెం, రామగుండం ఎయిర్‌పోర్ట్‌లకు కేంద్రం నుంచి అనుమతులు రాగా.. ఇప్పుడు రాష్ట్రంలో మరో ఎయిర్‌పోర్ట్‌కు కూడా కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. అదే ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్. తాజాగా ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌పై కీలక ముందడుగు పడింది. ఈ ఎయిర్‌పోర్ట్ మాస్టర్ ప్లాన్‌కు కేంద్రం నుంచి అనుమతి రాగా.. ఎంపీ గోడం నరేష్ తాజాగా మస్టార్ ప్లాన్‌ను విడుదల త్వరలోనే భూసేకరణ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు.

### కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్

ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో కలిసి తన క్యాంపు కార్యాలయంలో ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ మాస్టర్ ప్లాన్‌ను ఎంపీ గోడం నగేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎయిర్ పోర్ట్ అధికారులు రంగంలోకి దిగాక మాస్టర్ ప్లాన్‌లో మార్పులు జరిగే అవకాశముందని తెలిపారు. జిల్లాను అభివృద్ది చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, ఇవాళ మాస్టర్ ప్లాన్‌ను విడుదల చేయడం ఆనందంగా ఉన్నారు. ఈ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే జిల్లా పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఇక్కడ ఇండస్ట్రియల్ పార్క్ కోసం మరో 10 వేల ఎకరాలను గుర్తించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు వివరించారు.

### త్వరలోనే ఎయిర్‌పోర్ట్ పనులు

త్వరలోనే ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ పనులు ప్రారంభమవుతాయని ఎంపీ గోడం నరేష్ తెలిపారు. ఇక్కడ ఎయిర్ పోర్ట్ రానుండటం జిల్లాల్లో ఒక చారిత్రాత్మక మైలురాయి అని, దశాబ్దాల జిల్లా ప్రజల కోరిక నెరవేరుతుందన్నారు. స్థానిక వ్యాపారులు, ప్రజలకు ఈ ఎయిర్ పోర్ట్‌తో ప్రయోజనం చేకూరుతుందన్నారు. అన్ని జిల్లాలతో కనెక్టివిటీ పెరగడం వల్ల ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయన్నారు. స్థానిక ప్రజల డిమాండ్‌ను నెరవేర్చడం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు గోడం నగేష్ పేర్కొన్నారు. త్వరలోనే విమానయానశాఖ అధికారులు ప్రక్రియను వేగవంతం చేస్తారని పేర్కొన్నారు.

### జీహెచ్ఎంసీ పునర్విభజనపై
# హైకోర్టు కీలక నిర్ణయం
### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ

**టీ మీడియా ఫిబ్రవరి 19, హైదరాబాద్ బ్యూరో:**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పునర్విభజన చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జీవో జారీ చేసింది. దీనిపై విచారణ చేపట్టిన తెలంగాణ హైకోర్టు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించడానికి సంబంధించిన కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. జీహెచ్ఎంసీతో పాటు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ , మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్‌గా విభజిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 55 ను జారీ చేసింది.జనగణన--2027 కోసం జూరిస్డిక్షనల్ ఫ్రీజ్ అమలులో ఉన్న సమయంలో జీహెచ్ఎంసీ పునర్విభజన చట్టవిరుద్ధం అంటూ దరం గురువ రెడ్డి అనే వ్యక్తి హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. 2027 జనగణన నేపథ్యంలో.. అది పూర్తయ్యేవరకు ఎలాంటి మార్పులు, చేర్పులు, సవరణలు చేయకూడదని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిబంధనలు విధించినట్లు హైకోర్టు దృష్టికి తీసుకువచ్చారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఆ నిబంధనలకు విరుద్ధంగా జీహెచ్ఎంసీని విభజించారని పిటిషన్ దాఖలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విభజనపై స్టే విధించాలని కోరారు. దీనిపై గురువారం (ఫిబ్రవరి 19) తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేషన్ కుమార్ సింగ్ ధర్మాసనం







విచారించింది.

ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేసింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది తెలంగాణ హైకోర్టు. కౌంటర్లు దాఖలైన అనంతరం ఈ కేసును తదుపరి విచాణకు స్వీకరిస్తామని తెలిపింది.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ లుగా విభజిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఒకేసారిగా 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం, నగర విస్తీర్ణాన్ని ఏకంగా 2వేల చదరపు కిలోమీటర్లకు పెంచడం.. దేశంలోనే అతి పెద్ద నగరంగా మార్చడం.. ఇదంతా కేవలం పరిపాలనా సంస్కరణల కోసమే అని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. 2007లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జీహెచ్ఎంసీని ఏర్పాటు చేశాక.. గ్రేటర్‌లో ఇంత పెద్ద మార్పులు జరగడం ఇదే ఫస్ట్‌టైమ్. విస్తరణతో పాటే రాజకీయ రణం కూడా మొదలైంది. మూడు కార్పొరేషన్లుగా విభజించడంపై బీజేపీ, బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా, ఏకపక్షంగా ఎలా విభజిస్తారు అని ప్రతిపక్ష పార్టీలు నిలదీస్తున్నాయి. విభజన, భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకుంటున్నాయి. వార్డుల డీలిమిటేషన్ అస్తవ్యస్తంగా ఉందని, ఏవిధంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తారని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి రాజకీయ పార్టీలు. పొలిటికల్ వార్ అటుంచితే, ప్రభుత్వం మాత్రం తన నిర్ణయంపై వెనక్కి తగ్గే ప్రసక్తే లేదంటోంది. ప్రజలకు మరింత బెటర్ సర్వీసెస్ ఇచ్చేందుకే ఈ మార్పులు అని కాంగ్రెస్ ప్రభుత్వం అంటోంది.




## తెలంగాణ ఇంటర్ హాల్ టికెట్లు విడుదల

**టీ మీడియా, ఫిబ్రవరి 19 ,హైదరాబాద్:** తెలంగాణ ఇంటర్ వార్షిక పరీక్షలకు హాల్ టికెట్లు విడుదలయ్యాయి. ఇంటర్ బోర్డు విద్యార్థుల రిజిస్టర్ మొబైల్ నంబర్ కు హాల్ టికెట్లు పంపింది. రిజిస్టర్ మొబైల్ నంబర్ నుంచి హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకునే అవకాశం కల్పించింది. కళాశాల ప్రిన్సిపల్స్ నుంచి కూడా హాల్ టికెట్లు తీసుకునేందుకు అవకాశమిచ్చింది. హాల్ టికెట్ లో https://tgbie.in/index.html తప్పులుంటే ప్రిన్సిపల్ ద్వారా బోర్డుదృష్టికి తీసుకురాలని ఇంటర్ బోర్డు తెలిపింది. ఈ నెల 25న ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. 9.9 లక్షల మంది విద్యార్థులు ఈ ఏడాది ఇంటర్ పరీక్షలు రానున్నారు.

## భారీ ఎన్‌కౌంటర్
### ఐదుగురు మావోయిస్టులు మృతి



**టి మీడియా ,ఫిబ్రవరి 19 , కర్రెగుట్ట :** ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో గురువారం ఉదయం నుంచి భద్రతాబలగాలకు, మావోయిస్టులకు మధ్య భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నట్లు తెలిసింది. భద్రతాబలగాల కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. మృతుల వివరాలను అధికారవర్గాలు వెల్లడించాల్సి ఉంది.నక్సల్స్ మిషన్-2026' లో భాగంగా సీఆర్పీఎఫ్, ఛత్తీస్‌గఢ్ పోలీసులు 'కేజీహెచ్-2' (కర్రె గుట్టలు హిల్స్-2) ను రెండు రోజుల క్రితం ప్రారంభించాయి. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి దేవ్‌జీ, జూనియర్ క్యాడర్‌కు చెందిన బెటాలియన్ ఇన్‌ఛార్జి కేసా సోధి కోసం రెండు వేల మందితో కూడిన బలగాలు వేటను ప్రారంభించాయి.కాగా 2026 మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని నిర్మూలించాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం 2024లో మావోయిస్టుల కోసం భారీ ఆపరేషన్‌లను చేపట్టింది. సీఆర్పీఎఫ్, కోబ్రా, డీఆర్జీ, సీఏఎఫ్ సంయుక్త బలగాలు గత ఏడాది ఏప్రిల్ నెలలో 21 రోజులపాటు కర్రెగుట్టల్లో నిర్వహించిన భారీ ఆపరేషన్‌లో 31 మంది మావోయిస్టులు మృతిచెందారు. అయితే అక్కడినుంచి మావోయిస్టు పార్టీ సీనియర్ క్యాడర్ తప్పించుకుంది.ప్రస్తుతం కర్రెగుట్టల్లోని తడపల, పామునూరు, మురుమూరు, దోలీ వంటి ప్రాంతాల్లో ఎఫ్ఓబీ (ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్) లను ఏర్పాటు చేసి సీఆర్పీఎఫ్ బలగాలు నిత్యం ఆపరేషన్ చేపడుతున్నాయి. తాజాగా చేపట్టిన 'కేజీహెచ్-2' సైతం అత్యంత వ్యూహాత్మక ఆపరేషన్‌గా భావిస్తున్నారు.

# డాగ్ స్క్వాడ్‌కు కొత్త ట్రాకర్ శునకం మాయ చేరిక

## -జిల్లా ఎస్పీ సునీత రెడ్డి



**టీ మీడియా, ఫిబ్రవరి 19, వనపర్తి బ్యూరో:**వనపర్తి జిల్లా పోలీసు విభాగానికి భద్రతా పరంగా మరింత బలాన్ని చేకూర్చే దిశగా, దొంగతనాలు, హత్య కేసుల విచారణలో కీలక ఆధారాలను వెలికితీయగల ట్రాకర్ శునకం "మాయ" నూతనంగా వనపర్తి పోలీసులో చేరినట్లు జిల్లా ఎస్పీ సునీత రెడ్డి తెలిపారు. 8 నెలలపాటు ప్రత్యేక కఠిన శిక్షణను పూర్తి చేసుకున్న డాగ్ హాండ్లర్ కానిస్టేబుల్ దేవ్యానాయక్, గురువారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీత రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.
హైదరాబాద్ సమీపంలోని పోలీస్ డాగ్ ట్రైనింగ్ సెంటర్, ఐఐటీఏ మోహినాబాద్‌లో నిర్వహించిన శిక్షణలో ట్రాకర్ శునకం "మాయ" ప్రదర్శించిన సామర్థ్యాలు, ఫీల్డ్‌లో దాని పనితీరు తదితర అంశాలను ఎస్పీకి శిక్షణ కాలంలో "మాయ" అనుమానాస్పద వస్తువుల గుర్తింపు, నేరస్థుల అడుగుజాడల పసిగట్టడం, క్లిష్ట పరిస్థితుల్లో సమర్థవంతమైన విధి నిర్వహణలో విశేష ప్రావీణ్యం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో జరిగే దొంగతనాలు, హత్య కేసుల దర్యాప్తులో ట్రాకర్ శునకం "మాయ " కీలక పాత్ర పోషిస్తుందని నేరస్థలంలో నేరస్థుల అడుగుజాడలను పసిగట్టి, దర్యాప్తుకు స్పష్టమైన దిశానిర్దేశం అందించడంలో ట్రాకర్ సమర్థవంతంగా పనిచేస్తుందని నేరాన్ని కేవలం విచారణతోనే కాదు, ఆధారాలతోనే చేదించాలి. ఆ ఆధారాలను పసిగట్టే నిశ్శబ్ద యోధులే ఈ ట్రాకర్ శునకం " అని ఎస్పీ గారు స్పష్టం చేశారు. జిల్లాలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సీసీటీవీ నిఘా వ్యవస్థలతో పాటు శునక దళం సేవలను సమన్వయంతో వినియోగించనున్నట్లు తెలిపారు. ప్రజల ప్రాణాలు ఆస్తుల రక్షణే పోలీసుశాఖ యొక్క ప్రధాన బాధ్యతని ప్రజలు కూడా పోలీసులకు సహకరించి, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలను వెంటనే సమీప పోలీసు అధికారులకు తెలియ జేయాలని విజ్ఞప్తి చేశారు. నూతనంగా చేరిన ట్రాకర్ శునకం "మాయ"తో వనపర్తి జిల్లా పోలీసు విభాగం మరింత అప్రమత్తంగా, సమర్థవంతంగా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉందని ఆమె తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు,ఎస్పీ, వీరారెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్, అప్పలనాయుడు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు

# సీఎం ఇంటిముందు చైన్ స్నాచింగ్..

- సూర్యాపేటలో పట్టుబడ్డ నిందితులు



**టీ మీడియా, ఫిబ్రవరి 19 ,హైదరాబాద్:** సీఎం ఇంటి పరిసరాలు ఎలా ఉంటాయి..? టైట్ సెక్యూరిటీతో ఎప్పటికప్పుడు చెకింగ్స్ తో.. ఎప్పుడూ మూడో కన్ను గమనిస్తూనే ఉంటుంది ఆ ఏరియాలో. అలాంటిది సీఎం ఇంటి ముందే చైన్ స్నాచింగ్ కు పాల్పడ్డారు ఓ యువతీ యువకుడు. దోచుకున్న నగలతో పరారైన జంట.. ఆంధ్రప్రదేశ్ లోని తమ సొంత గ్రామానికి వెళ్తుండగా సూర్యాపేటలో పోలీసులకు చిక్కారు. ఈ ఘటనలకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని సీఎం రేవంత్రెడ్డి నివాసానికి సమీపంలో చోటుచేసుకున్న చైన్ స్నాచింగ్ ఘటనలో యువతితో పాటు మరో నిందితుడిని పోలీసులుఫిబ్రవరి 19 అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మంగళవారం (ఫిబ్రవరి 17) ఉదయం మాదాపూర్ లోని హాస్టల్ నుంచి జూబ్లీహిల్స్ రోడ్ నం.39లోని ఆఫీసుకు నడుచుకుంటూ వెళ్తున్న సాఫ్ట్వేర్ ఇంజినీర్ మానస మెడలోంచి చైన్ లాక్కెల్లారు దుండగులు. యాక్టివా బైక్ మీద వచ్చిన ఆగంతకులు గొలుసు లాక్కెళ్లిన ఘటన కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో యాక్టివా బైక్ నడిపించిన యువకుడు నరేంద్ర(23)తో పాటు గొలుసు లాగిన యువతి రేవతి (33) స్నేహితులు. వీరిద్దరూ సనత్ నగర్ ప్రాంతంలో నివాసం ఉంటారని పోలీసుల విచా రణలో తేలింది. సీసీ ఫుటేజీలు, యాక్టివా బైక్ నంబర్ ప్లేట్ ఆధారంగా బైక్ నడిపిన యువకుడు ర్యాపిడో డ్రైవర్ అని గుర్తించారు. క్రైం బ్రాంచ్ పోలీసులు. అతడి ఫోన్ నంబర్ ఆధారంగా వారి కదలికలపై దృష్టి పెట్టారు. స్నాచింగ్ చేసిన అనంతరం నిందితులిద్దరూ ఆంధ్రప్రదేశ్ లోని తమ సొంతూళ్లకు పారిపోతున్న విషయాన్ని పసిగట్టిన జూబ్లీహిల్స్ పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీసులు వారిని ఛేజ్ చేసి పట్టుకున్నారు. ఆర్టీసీ బస్సులో వెళ్తుండగా సూర్యాపేటలో మధ్యాహ్నం అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరూ కలిసి జల్సాల కోసం స్నాచింగ్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను గురువారం వెల్లడించారు.

# అధికారం పోయినా.. అహంకారం తగ్గలే

## -ఎమ్మెల్యే కడియం



**టీ మీడియా, ఫిబ్రవరి 19 ,హైదరాబాద్:** బీఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ లో చేరిన స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ తెలంగాణకు ఎలా జాతిపిత అయ్యారు, కేసీఆర్‌ను జాతిపిత అని చెప్పుకోవడానికి సిగ్గుండాలన్నారు. జాతిపిత ప్రజల్లోకి ఎందుకు రావడం లేదు జాతిపిత అయితే ప్రజాసమస్యలపై ఎందుకు స్పందించట్లేదు? అని కడియం శ్రీహరి ప్రశ్నించారు. కేసీఆర్కుటుంబంలో ప్రతి ఒక్కరూ అనేక అక్రమాలు చేసి పలు కుంభకోణాల కేసుల్లో ఇరుక్కున్నారని కడియం స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం కూలిపోయే కాళేశ్వరం కట్టి.. తెలంగాణ దివాలా తీయించారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం వేలకోట్ల ఆస్తులు చెమటోడ్చి సంపాదించిందా? అని కడియంప్రశ్నించారు. అధికారం పోయినా.. అహంకారం తగ్గలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ నీ అయ్య సొత్తా? నీ అయ్య జాగీరా? అన్నారు. ఇంకెన్నాళ్లు తెలంగాణ సెంటిమెంట్తో రాజకీయాలు చేస్తారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని ఆరోపించారు.

# సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్

## - నూతన వస్త్రాలు అందించి న ఎమ్మెల్యే



**టీ మీడియా, ఫిబ్రవరి 19, వనపర్తి బ్యూరో :** ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి నిర్మాణం కోసం కలలుగన్న మా కుటుంబానికి నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి మాకు ఓ సొంత గూడును ఏర్పాటు చేసుకునేందుకు 5 లక్షల రూపాయలు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, వనపర్తి నిరుపేదల ఆశాజ్యోతి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు అంటూ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. గురువారం వనపర్తి పట్టణం 1వ వార్డు రాయిగడకు చెందిన శ్యామల యాదగిరిలు నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై దంపతులకు నూతన వస్త్రాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇంటి నిర్మాణం కోసం కలలు గన్నామని అయినా తమ ఆర్థిక స్తోమత సరిగా లేక అద్దె ఇళ్లల్లో ఉంటూ చాలీచాలని జీవనం గడిపామని, ఇక సొంత ఇంటి కల నెరవేరదు అనుకుని నిరాశ చెందిన మాకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి రూ.5 లక్షల రూపాయలు అందజేసిందని ఇలాంటి ప్రభుత్వం పదికాలాలపాటు చల్లగా ఉండాలని శ్యామలమ్మ కుటుంబ సభ్యులు వారి మనోభావాలను వ్యక్తం చేశారు. వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఎల్లప్పుడు నిరుపేదల గురించి ఆలోచించే వ్యక్తి అని తామెప్పుడు ఫోన్ చేసిన తమ బాధలు వివరించిన క్షణాల్లో స్పందించి పరిష్కరించాడని ఆయన సహకారంతోనే ఇంటి నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసుకున్నామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, కౌసర్ బ్రహ్మచారి, మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, నాయకులు దేవన్న నాయుడు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న సిరిసిల్ల జిల్లాలో పులి సంచారం

**టీ మీడియా, ఫిబ్రవరి 19 , రాజన్న సిరిసిల్ల:** జిల్లాలో తంగళపల్లి మండలంలో పులి సంచారం కలకలం రేపుతోంది. తంగళపల్లి శివారు ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో తంగళపల్లి, దాని చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. శుక్రవారం తంగళపల్లి గ్రామ శివారులోని గుట్టలో పులి పాదముద్రలు గుర్తించారు అటవీ శాఖ అధికారులు. జాగ్రత్తగా ఉండాలని ప్రజలను అలెర్ట్ చేశారు. తంగళపల్లి తోపాటు సమీప గ్రామాలు గోపాలరావు పల్లె, తాడూరు, చింతల్ టాన ప్రజలను అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. బావులు, పొలాల దగ్గర వెళ్లే రైతులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## పల్నాడు జిల్లాలో కంపించిన భూమి

**టి మీడియా ,ఫిబ్రవరి 1 , పల్నాడు జిల్లా:** ఏపీలో భూప్రకంపనలు భయాందోళనలు సృష్టించాయి. పల్నాడు జిల్లాలో గురువారం తెల్లవారుజామున భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 3.5 తీవ్రత నమోదైంది. ఈ విషయాన్ని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ నిర్ధారించింది. వినుకొండకు 20 కిలోమీటర్ల దూరంలో భూఉపరితలానికి 10 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రాన్ని గుర్తించింది. తెల్లవారుజామున 2:33 గంటలకు భూ ప్రకంపనలు వచ్చాయని తెలిపింది. ఈ భూకంప ప్రభావంతో పల్నాడు జిల్లాలోని వినుకొండతో పాటు దర్శి, చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ భూమి కంపించింది. అకస్మాత్తుగా భూమి కంపించడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. అయితే స్వల్ప ప్రకంపనల కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని తెలుస్తోంది. అయితే, రానున్న రోజుల్లో మరిన్ని ప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.




## ఛత్రపతి శివాజీ జయంతి

**టి మీడియా ,ఫిబ్రవరి 19 , మంచిర్యాల :** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం పెద్దనపల్లి గ్రామ పంచాయతీలో గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యువ నాయకుడు గుర్రం భాను ప్రసాద్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ నిజమైన హిందూ నాయకుడని, హిందూ ధర్మ రక్షణ కోసం, స్వరాజ్య స్థాపన కోసం జీవితాన్ని అంకితం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువ నాయకులు గుర్రం భాను ప్రసాద్, బచ్చల హర్షిత్, తిప్పారపు బన్నీ, కాపురపు సన్నీ, ఉమ్మడి సందీప్, బండారు వినయ్, సాయి, బన్నీ, పంభాల సన్నీ, శేఖర్, తాటికర్ల హరీష్, వెంకటేష్, కాపురాలు బన్నీ తదితరులు పాల్గొన్నారు.



## భారతీయులకు స్ఫూర్తి శివాజీ

**టీ మీడియా, ఫిబ్రవరి 19, వనపర్తి బ్యూరో:** శ్రీరంగాపూర్ మండల కేంద్రం కంభాలపూర్ గ్రామాలలో శివాజీ మహరాజ్ జన్మదిన వేడుకలో సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భముగా శంకర్ గౌడ్ మాట్లాడాడు కోట్లాది భారతీయులకు స్ఫూర్తి, మరాఠా వీరయోధుడు, భరతమాత ముద్దుబిడ్డ లిశ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆ మహావీరుడి ధైర్యం, ధర్మం, దేశభక్తి, పరిపాలనా దక్షతకు ప్రతీకగా నిలిచిన శివాజీ మహారాజ్ జీవితం ప్రతి ఒక్క భారతీయ యువతకు మార్గదర్శకం అన్నారూ.. స్వరాజ్య స్థాపన కోసం ఆయన చేసిన పోరాటం, ప్రజల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో చిరస్మరణీయం అన్నారు. ఈ సందర్భంగా వారి ఆశయాలను మనం అందరం ఆచరణలో పెట్టి సమాజ అభ్యున్నతికి కలిసి కృషి చేద్దాం అన్నారూ. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ ఉపసర్పంచ్ కళ్యాణికారి ఖాజా , బీఆర్ఎస్ నాయకులు సుదర్శన్‌రెడ్డి, కవి జనజ్వాల గంధం నాగరాజు, రిటైర్డ్ హెచ్ఎం భాలస్వామి, శ్రీరంగాపూర్ , కంభలాపూర్ యువకులు పాల్గొన్నారు.



## 227 గ్రామాలకు

# రోడ్డే లేదు తెలుసా!

- అటవీశాఖ అనుమతులే సమస్య

**టీ మీడియా ,ఫిబ్రవరి 19, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ రాష్ట్రంలో ఓ వైపు అపారమైన అభివృద్ధి, మరో వైపు కనీస వసతలు లేక సతమతమవుతున్న సాధారణ ప్రజలు. ఈ హైటెక్? యుగంలో కనీసం రోడ్లు లేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అసలు రోడ్డు సౌకర్యం లేని తండాలు, మారుమూల పల్లెలు, గిరిజన గూడేలు 227 ఉన్నట్లు గుర్తించింది. పలు ప్రాంతాల్లో కొన్ని దశాబ్దాల కిందట పోసిన మట్టి, మొరంతో వేసిన బాటలోనే ఇంకా నడుస్తున్నారు. ఆయా గ్రామాలకు బస్సులు, వాహనాలు వెళ్లే పరిస్థితి లేనందున అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



### రోడ్లు లేక ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని

ఇక్కడికి బస్సులు కాదు కదా. కేవలం ద్విచక్రవాహనాల రాకపోకలకు సైతం అత్యంత సమస్యగా మారింది. ఈ ప్రాంతాల్లో రోడ్లే కాదు సమస్య.. ఏదైనా ప్రమాదం జరిగినా, ఎవరికైనా అంతుచిక్కని రోగం వచ్చినా వారికి తక్షణమే సహాయం అందించే వెసులుబాటు లేదు. అక్కడ ఆ సౌకర్యం ఉండాలంటే ముందు రోడ్డు ఉండాలిగా. ఇలాంటి పరిస్థితుల్లో అకస్మాత్తుగా వైద్య సేవలు, అగ్ని ప్రమాదాల వంటివి సంభవిస్తే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బతకాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇకపై ఇలాంటి పరిస్థితులు రాకూడదంటే ఆరోగ్య కేంద్రాల్లో సమస్యలను పరిష్కరించడంతో పాటు పలు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలకు భరోసా ఇవ్వాలి.

### ద్వీపాలుగా మారుతున్న పలు ప్రాంతాలు

అంతేకాకుండా ఇక్కడ పలు ప్రాంతాల్లో విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లడానికి అలాగే రైతులు పంట ఉత్పత్తులను తీసుకెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇంకా వర్షాకాలంలో అయితే సరిగా విద్యుత్? సౌకర్యం ఉండదు. ఈ ప్రాంతాలు ద్వీపాలుగా మారిపోతున్నాయి. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్?, గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా సర్వే చేసి రోడ్లు లేని గ్రామాలను గుర్తించింది. అసలు ఈ సమస్యలన్నింటికి నిధుల కొరత, అలాగే ఇతర కారణాలతో 193 గ్రామాల్లో, అటవీశాఖ అనుమతులు ఇవ్వకపోవడం వల్లే 34 గ్రామాలు రహదారులకు నోచుకోలేదని తెగేసి చెప్పింది.

### అత్యధికంగా ఆదిలాబాద్ జిల్లాలోనే

కుమురంభీం ఆసిఫాబాద్‌లో 44, నారాయణపేట జిల్లాలో 27, భద్రాద్రి కొత్తగూడెంలో 17, మంచిర్యాలలో 9, కరీంనగర్? 7, సంగారెడ్డి, నాగర్?కర్నూల్?లో 6, నల్గొండలో 5, నిర్మల్?లో 4, మహబూబ్?నగర్?, ములుగు జిల్లాలో మూడు ఉన్నాయి. సూర్యాపేట, వనపర్తి, వికారాబాద్?లలో రెండు, రాజన్న సిరిసిల్ల, జనగామ, జగిత్యాల, రంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలో ఒక్కటి చొప్పున ఏ గ్రామంలో అసలు రోడ్లు లేవు. ఇక రాష్ట్రంలో అత్యధికంగా ఆదిలాబాద్? జిల్లాలో 85 గ్రామాల్లో రోడ్లు లేవని తేలింది.

### ప్రధానమంత్రి సడన్‌యోజనలో భాగంగా రోడ్లు నిర్మాణం

ఈ నేపథ్యంలో పల్లెల్లో రవాణా సౌకర్యాలన్నీ అందుబాటులోకి రావాలంటే 642.23 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం చేయాలని పంచాయతీరాజ్? శాఖ పేర్కొంది. దీనికి ప్రదాన కారణం అటవీశాఖ అనుమతుల్లేక ఆదిలాబాద్? జిల్లాలో దాదాపు 19 గ్రామాల్లో 85.01 కి.మీ, కుమురం భీం ఆసిఫాబాద్?లో 9 గ్రామాల్లో 24.46 కి.మీ, భద్రాద్రిలో 4 గ్రామాల్లో 12.53 కి.మీ, నిర్మల్?లో 2 గ్రామాల్లో 26.66 కి.మీ వరకు రోడ్ల నిర్మాణం ఆగిపోయిందని తెలిపింది. ఈ ప్రాంతాల వారికి కష్టాలన్నీ తప్పించాలని అక్కడి ప్రజలు తరచుగా మొర పెట్టుకోవడంతో ప్రధానమంత్రి సడన్?యోజనలో భాగంగా రోడ్లను నిర్మించాలని తెలంగాణ రాష్ట్రం భావిస్తోంది. వీటికి కావాల్సిన విస్తీర్ణం, అవసరమైన నిధులతో ప్రతిపాదనలు అందజేయాలని పంచాయతీరాజ్?శాఖ తాజాగా ఆదేశించింది.

## గురుకుల విద్యార్థుల విజ్ఞాన యాత్ర

**ప్రత్యక్ష అనుభూతితోనే : ప్రిన్సిపాల్ అరుణ**



**టి మీడియా,ఫిబ్రవరి 19, ధర్మారం:** విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతికపరిజ్ఞానాన్ని, చారిత్రక అవగాహనను పెంపొందించేందుకు విజ్ఞాన విహారయాత్రలు ఎంతోదోహదపడతాయని పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం లోని మల్లాపూర్ గురుకుల పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ అరుణఅన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక 'పీఎం శ్రీ' పథకంకిందరాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాలగా ఎంపికైన మల్లాపూర్ గురుకుల పాఠశాల విద్యార్థులను గురువారం బాసరకు విజ్ఞాన యాత్రకు తీసుకవేళ్లారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అరుణమాట్లాడుతూ..తరగతి గదుల్లోనేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం ద్వారా విద్యార్థులకు విషయంపై పట్టు దొరుకుతుందనితెలిపారు. పీఎం శ్రీ పథకంలో భాగంగా రెండో విడతలో 5 నుండి 9వ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం ఈ 'సైన్స్ ఎక్స్పోజర్ ట్రిప్' ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గురువారం వేకువజామున 5 గంటలకే విద్యార్థులు ప్రైవేటు వాహనాల్లో ఉపాధ్యాయుల పర్యవేక్షణలో బాసరకు బయలుదేరి వెళ్లారు. యాత్రకు బయలుదేరిన విద్యార్థులకు ఏఎంసీ డైరెక్టర్ గంధం మైపాల్, పేరెంట్స్ కమిటీ మాజీ కార్యదర్శి కాంపల్లి తిరుపతి,మెట్‌పల్లి నరసయ్యలు ప్రయాణ జాగ్రత్తలు,క్రమశిక్షణపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లోఈ విద్యా యాత్రలో సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ అనూష,జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మితో పాటు ఉపాధ్యాయులు రుసేంద్రమని, శ్రీవాణి, విజయలక్ష్మి,శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజి విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ



**టీ మీడియా ,ఫిబ్రవరి 19,పెబ్బేరు;**పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని కంచిరావుపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ కార్యక్రమంలో మొఘల్ సామ్రాజ్య పతనాన్ని శాసించిన మరాఠా యోధుడు హిందూ సామ్రాజ్యాన్ని నిర్మించిన భారతమాత వీరపుత్రుడుపౌరుషానికి ప్రేరణ సాహసానికి స్ఫూర్తిగా నిలిచిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి రోజున భూమిపూజ చేసిన గ్రామ సర్పంచ్ అరుణ జైపాల్ రెడ్డి ఇట్టి కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మల్లయ్య గారు ఉపసర్పంచ్ అశోక్ కుమార్ గౌడ్ వార్డు సభ్యులు గ్రామస్థులు గ్రామ పెద్దలు యువకులు అందరూ పాల్గొనడం జరిగింది.

## 12వ వార్డు కు ఎస్ డి ఎఫ్ నిధులు



**టీ మీడియా ,ఫిబ్రవరి 19,పెబ్బేరు:** మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డ్ లో ఎస్ డి ఎఫ్ నిధుల నుండి మంజూరు అయిన 7 50 000 తో నిర్మిస్తున్న పీర్ల చావిడి భూమిపూజ కార్యక్రమం లో పాల్గొన్న మున్సిపాలిటీ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ పి సుమిత్ర ఎల్లారెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ జీ ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి 12వ వార్డ్ కౌన్సిలర్ సౌజన్య దిలీప్ రెడ్డి మిగతా కౌన్సిలర్లు తాటికొండ కృష్ణ భాగ్యలక్ష్మి శివ సాయి నాయకులు గౌని యుగేందర్ రెడ్డి ఎం డి షబ్బీర్ రాజు తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి జూపల్లి కృష్ణారావు చిత్రపటానికి పాలాభిషేకం

**టీ మీడియా, ఫిబ్రవరి 19, చిన్నంబావి:**కొల్లాపూర్ బీసీ సామాజిక వర్గ వాల్మీకి ముద్దు బిడ్డ రెడ్డి జ్యోతి సత్యం,కు కొల్లాపూర్ మున్సిపాలిటీ చైర్మెన్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా చిన్నంబావి మండల వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు చిత్ర పటానికి ఘనంగా పాలాభిషేకం చెయ్యడం జరిగింది. వాల్మీకి సంఘం మండల అధ్యక్షుడు ఉమేష్ నాయుడు మాట్లాడుతూ జూపల్లి కృష్ణారావు వాల్మీకిలను సోదరా భావంతో చూస్తూ ఇటీవల కొల్లాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్ గా పోటీ చేసి ఘన విజయం సాధించిన వాల్మీకి ముద్దు బిడ్డ రెడ్డి సత్యం జ్యోతి, కి మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వడం మా వాల్మీకులను ఉన్నత పదవితో గౌరవించడం శు భ పరిమాణమని మంత్రి జూపల్లి కృష్ణారావు,కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వాల్మీకి సోదరులకు మంత్రి జూపల్లి కృష్ణారావు మున్సిపాలిటీ చైర్మెన్ అవకాశం కల్పించి వాల్మీకిల పక్షాన నిలబడడం ఆదర్శనీయమని, జూపల్లి కృష్ణారావు, వాల్మీకిలను గుర్తించి కొల్లాపూర్ మునిపల్స్ ఛైర్మెన్ పదవి ఇవ్వడం చాలా సంతోషకరమని ఇప్పటి వరకు కొల్లాపూర్ మున్సిపాల్టీలో వాల్మీకి బోయలకు మొట్ట మొదటి సరిగా చైర్మెన్ పదవి ఇచ్చిన మంత్రి జూపల్లి కి రుణపడి ఉంటామని హర్షం వ్యక్తం చేసారు. అనంతరం వాల్మీకి తాలూకా అధ్యక్షుడు పి. రాజుకుమార్ నాయుడు, మాట్లాడుతూ జూపల్లి కృష్ణారావు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని అందుకే ఈ రోజు కొల్లాపూర్ మున్సిపల్ చైర్మెన్ పదవి వాల్మీకి బోయ బిడ్డకు రావడం జరిగిందని రానున్న రోజుల్లో అత్యధిక సంఖ్యలో వాల్మీకిల ఉన్నత అవకాశాలు కల్పిస్తూ మాజాతి మనుగడకు కృషి చేయాలన్నారు. అనంతరం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగారి శ్రీనివాసులు నాయుడు, మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గంలో రాజకీయంగా గుర్తింపు లేని వాల్మీకి కులాని గుర్తించి కొల్లాపూర్ మునిపల్స్ ఎన్నికలో విజయం సాధించిన రెడ్డి జ్యోతి సత్యంకు మున్సిపల్ చైర్మెన్ పదవి ఇవ్వడం వాల్మీకి బోయ బిడ్డలు గర్వించదగ్గ విషయమని, బోయలను రాజ్యాధికారం వైపు నడిపిస్తున్న ఏకైక నాయకుడు మన మంత్రి జూపల్లి కృష్ణారావు అని ఈ సందర్భంగా మంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల అన్ని గ్రామాల వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

